www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 2 జనవరి 2025

5

అన్నమయ్య



12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : రాజకీయ నాయకుల పిల్లలు గానీ, ఆర్థిక స్తోమత కలిగిన పిల్లలు గానీ, ఉపాధ్యాయులు పిల్లలు గానీ చదవని, పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నిలయాలైన ప్రభుత్వ బడులలో 3వ తరగతి నుంచి సబ్జెక్టుల టీచర్ల బోధన వద్దని, ఇంగ్లీష్ మీడియం రద్దు అని ఎలా అంటారని, ఖచ్చితంగా 3వ తరగతి నుంచి సబ్జెక్టు టీచర్ల బోధన, ఇంగ్లీష్ మీడియం ఉండాలని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో జమాల్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఇలియాస్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.రామాం జనేయరెడ్డి, జిల్లా అధ్యక్షులు పి.వి.సుబ్బారెడ్డి, నాయకులు వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డి, దిలీప్ కుమార్ రామ్మోహన్‌రెడ్డి, దిలీప్ కుమార్ లక్ష్మయ్య, బాలిరెడ్డి మాట్లాడుతూ హైస్కూల్ ప్లస్ తరగతులను రద్దు చేయుట తగదని, ప్రతి మండలానికి ఒక హైస్కూల్ ప్లస్‌ను ఏర్పాటు చేస్తూ, విద్యార్థుల్లో ఉన్నచోట కూడా హైస్కూల్ ప్లస్ విద్యను కొనసాగించాలన్నారు. హైస్కూల్ ప్లస్ రద్దుచేస్తే ప్రయివేట్ కాలేజీలు నారాయణ, చైతన్య కార్పొరేట్ కాలేజీలను ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్ష నర్లకు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే పిఆర్‌సి ప్రకటిస్తామని చెప్పారని ఇప్పటికీ ఎనిమిది నెలలు అవుతున్న కనీసం ఉద్యోగుల సమస్యలపై ఊసే లేదని పేర్కొన్నారు.

వసతి గృహాల్లో వణుకు

- ఓ వైపు ఎముకలు కొరికే చలి..
- మరోవైపు దోమల బెడద
- చాలీచాలని దుప్పట్లు
- చలికి వణికిపోతున్న విద్యార్థులు
- ఊడిన కిటికీలు, తలుపులు
- సురక్షిత నీరూ కూడా కరువే..

సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులు చలికి గజగజ వణుకుతున్నారు. ప్రస్తుతం చలి తీవ్రత పెరిగింది. ఇప్పటివరకు ప్రభుత్వం ఈ ఏడాది దుప్పట్లు పంపిణీ చేయలేదు. కార్పెట్లు కూడా అందజేయడం లేదు. ఓ వైపు చలి.. మరోవైపు దోమల బెడదతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది పాతవే వినియోగిస్తున్నారు. ఒక్కో దుప్పటిని ఇద్దరు.. ముగ్గురు చొప్పున కప్పుకొంటున్నారు.

ప్రజాశక్తి-రాయచోటి

పేద విద్యార్థులకు మెరుగైన వసతి తో కూడిన విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం వసతి గృహాలను ఏర్పాటు చేసింది. మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు హాస్టల్లో ఉంటూ చదువుకునే వెసులుబాట ను కల్పించింది. అయితే రాను రాను రెసిడెన్షియల్ విద్య కు ప్రాధాన్యతను ఇచ్చి వసతి గృహాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో పేద విద్యార్థులు ఉంటున్న ప్రభుత్వ గృహాలలో కనీసం మౌలిక సదుపాయాలు జిల్లాలో కరువయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ సంక్షేమ శాఖలో 55 హాస్టల్లో ఉండగా 4,367 మంది విద్యార్థులు ఉన్నారు. గిరిజన సంక్షేమ ఉచిత గృహలలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 5 గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో 557 మంది విద్యార్థులు 3 గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 813 మంది, ఒక గిరిజన బాలబాలికల ఆశ్రమ పాఠశాలలో 217 మంది మొత్తం 9 గిరిజన గురుకులం పాఠశాలలో 1587 మంది విద్యార్థులు ఉన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఒక గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో ఏడుగురు బాలురు రెండు గిరిజనల బాలికల కళాశాల వసతి గృహాలలో 128 మంది, బాలికలు మొత్తం 198 మంది విద్యార్థులు ఉన్నారు. బిసి సంక్షేమ వసతి గృహాలు 48 ఉన్నాయి. ఇందులో మొత్తం 3,168 మంది విద్యార్థులు ఉన్నారు.

వసతి గృహాలను సదుపాయాల కొరత

జిల్లా కేంద్రంలో రాయచోటి పట్టణంలో బిసి హాస్టల్ సుండుపల్లి రోడ్డులోని ఆర్‌ఆర్ కళ్యాణ మండపంలో గతంలో ఉండేది. ఆ భవనం శిథిలా వ్యవస్థకు చేరడంతో నూతన భవనం కోసం టెండర్లు పిలిచి భవనాన్ని ప్రారంభించారు. ప్రారంభించి ఆరు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఆ భవనం నిర్మాణ పనులు ఆగిపోయాయి. వచ్చే బిల్లులు సరిపోవడం లేదని కాంట్రాక్టర్లు వదిలేసి వెళ్లిపోయారు. అక్కడ ఉన్నటువంటి విద్యార్థులను సుండుపల్లె రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న ఓ



వసతి గదిలో తలుపులు లేని కిటికీలు

ప్రభుత్వ భవనంలో విద్యార్థులను అక్కడికి తరలించారు. ఆ భవనం శిథిల వ్యవస్థలో ఉండి అక్కడ సరైన సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారు. పట్టణంలోని సాహిత్య థియేటర్ దగ్గర ఉన్నటువంటి ఎస్సీ బాలురు వసతి గృహం మరమ్మతులు చేపట్టకపోవడంతో వర్షాలు పడితే స్లాబ్ నుంచి నీరు కారుతోంది. వంట గది కూడా పూర్తిగా తెలిసిపోతుంది. పై నుంచి పెచ్చులు పడుతున్నాయని విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వ భవనాలు సహా అద్దె భవనాలను కూడా ఈ సమస్య ఎంతో కాలంగా వెంటాడుతున్న ఎవరికి పట్టడం లేదు.కొన్ని వస్తువు గృహాలలో కిటికీలు లేకపోవడంతో దోమలతో చలితో విద్యార్థులు వణికి పోతున్నారు. కొన్ని భవనాలకు పెచ్చులుపడుతున్నా స్లాబ్ మరమ్మతు చేయాలన్న ఆలోచన ప్రజా ప్రతినిదులకు, అధికారులకు రాలేదు. వసతి గృహాల మరమ్మతులు, కనీస సదుపాయాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఆరు నెలల గడిచినా కూడా ఇంతవరకుప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం భోజనం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వసతి గృహాల సదుపాయాలు కోసం బడ్జెట్ కేటాయించి విద్యార్థులు సమస్యల వసతులకు గృహాల కోసం సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.



పెచ్చులూడిన పైకప్పు

మౌలిక వసతులు కల్పించాలి

పేద విద్యార్థులు చదువుతున్న సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు అధికారులు విఫలం అయ్యారు. ప్రభుత్వ వెంటనే స్పందించి మౌలిక వసతులు కల్పించాలి. జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమవస్థ గృహాల్లో అనేక సమస్యల మధ్య విద్యార్థుల విద్యను అభ్యసిస్తున్నారు. చాలా వస్త్ర గృహాల్లో ఈ వర్షాకాలంలో పై పెచ్చులు ఊడి విద్యార్థులు నీటి మధ్యలో నిద్రిస్తు న్నటువంటి పరిస్థితులన్నారు. సీజనల్ వ్యాధులతో అనేక చోట్ల విద్యార్థులు దోమలు బెడద తట్టుకోలేక కిటికీలకు కనీసం తెరను కూడా ఏర్పాటు చేయడంలో అధికారులు ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారు. తక్షణమే విద్యార్థులకు మౌలిక ఏర్పాటు చేసి హాస్టల్స్లో ఆర్వో వాటర్ ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో విద్యార్థులకు కాంచిన మంచినీటిని ఏర్పాటు చేసే విధంగా అధికారులు మంచినీటిని ఏర్పాటు చేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలి. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో విద్యార్థుల ఎదుర్కొన్నటువంటి సమస్యల పైన ప్రత్యక్షంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

- నరసింహ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు, అన్నమయ్య జిల్లా.



వసతి గృహంలోని డోర్లు లేని బాత్రూమ్‌లు



వసతి గృహం ఆవరణంలో నిలిచిన మురుగు నీరు

జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పనిచేద్దాం

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కలిసికట్టుగా పని చేద్దామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు మంత్రికి పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాల కనుగుణంగా నూతన సంవత్సరంలో జిల్లాను అభివృద్ధిచేసి ప్రజల మన్ననలు పొందేందుకు సమిష్టిగా నూతనోత్తేజంతో పనిచేద్దామని అధికారులకు తెలిపారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌పి : ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం మరింత బాగా పనిచేయాలన్నారు.



మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న వివిధ శాఖల అధికారులు

మెరుగైన సమాజాన్ని నిర్మించే బాధ్యత న్యాయవాదులదే

- జిల్లా అదనపు న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి



మాట్లాడుతున్న ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజల జీవన వ్యవస్థను మెరుగుపరచుకోవడానికి మెరుగైన సమాజాన్ని నిర్మించే బాధ్యత న్యాయవాదులదేనని రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి అన్నారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర పోరాటంలో న్యాయవాదులుగా మహాత్మా గాంధీ, రాజేంద్రప్రసాద్ లాంటి మేధావులు ప్రధాన భూమిక పోషించారని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కూడా ఒక మంచి వ్యవస్థను నిర్మించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, ఎన్.గోపాలస్వామి అయ్యంగార్, కెఎం.మున్షి డి కైతాన్ న్యాయవాదులేనని వీరందరూ కూడా రాజ్యాంగ రచనలో రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు సమాజానికి అన్ని కుల మతాలు మెచ్చే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. న్యాయవాదులు అందరూ కూడా ఒక మంచి వ్యవస్థను నిర్మించడానికి అందరి హక్కులను గౌరవించే విధంగా ఉండే కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డయ్య, సహాయ కార్యదర్శి డి.నాగముని, భారత న్యాయవాదుల సంఘం నాయకులు ఈశ్వర్, రాజకుమార్, ధనుంజయ్ కుమార్, ఆనంద్ కుమార్, చిన్నయ్య, రవిశంకర్, ఖాదర్ బాషా, నిరంజన్, కుసుమ, వరలక్ష్మి, సయ్యద్, దేవేందర్ రెడ్డి, కె.నాగేశ్వర్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

స్వాభిమాన పోరాటాలకు భీమా కోరేగావ్ స్ఫూర్తి

ప్రజాశక్తి-పీలేరు


స్వాభిమాన పోరాటాలకు భీమా కోరేగావ్ శౌర్య దివస్ స్ఫూర్తి అని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, అన్నమయ్య జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటి సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాని వెంకట్రామయ్య తెలిపారు. బుధవారం భారతీయ అంబేద్కర్ సేన జిల్లా నాయకులు ముల్లంగి క్రిష్ణయ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 207వ భీమా కోరేగావ్ శౌర్య దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన బిడ్డలకు, అంబేద్కర్ వాదులకు శౌర్య దివాస్ శుభాకాంక్షలు తెలిపారు. 500 మంది మహార్ యోధులు, 28 వేల మంది పేస్వా సైన్యం మధ్య జరిగిన యుద్ధంలో విజయం సాధించిన రోజు జనవరి 1అని గుర్తు చేశారు. ఈ యుద్ధాన్ని ఊచ కోతగా మార్చి వేల సంవత్సరాల బానిసత్వ సంకెళ్ళను తెంచుచుకున్న రోజని అన్నారు. ధనం, జనం, బలంతో సంబంధం లేకుండా ఆత్మగౌరవం కోసం ఆత్మస్థైర్యంతో విజయం వైపు తొలి అడుగులు వేసి ప్రపంచ వీర గాధల చరిత్ర పుస్తకంలో ముఖ చిత్రంగా మన జాతిని సగర్వంగా నిలబెట్టిన భీమా కోరేగావ్ విజయోత్సవం అని అన్నారు. కార్యక్రమంలో షేక్ మస్తాన్, మాలమహానాడు మండల సహాయ కార్యదర్శి తుమ్మల రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు గుండ్లూరు రెడ్డెప్ప, పల్లం యల్లప్ప, ఎ.రెడ్డెప్ప, జాతీయ అంబేద్కర్ సేవా సంఘం నాయకులు మచ్చ రెడ్డెయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు బొప్ప సముద్రం దామోదర్, సువర్ణ మల్లయ్య, కరమల అప్పల్ల ఆచారి పాల్గొన్నారు.



భీమా కోరేగావ్ శౌర్య దివస్ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-కడప : నగరంలోని 48వ డివిజన్ కృపాకాలనీలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా స్థానిక సచివాలయం అధికారులు ఎస్.రోశయ్య, విజయకుమారి, బుడగజంగం నాయకులు దూపం రాజు, మహిళా నాయకులు ఎస్.విమల, దివ్య, ఆశీర్వదమ్మ హాజరై వారి చేతుల మీదుగా కేక్ కట్ చేసి, పేదలకు వస్త్రాలు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అందరు కలిసికట్టుగా ఉంటేనే దేశాభి వృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఎస్.విమల మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో పాటు సమాజ సేవలో మహిళలు కూడా ముందుండాలన్నారు. పాస్టర్ మహేష్ మాట్లా డుతూ ప్రజలందరూ శాంతి సంతోషాలతో ఉండాలంటే చెడును విసర్జించి దైవ భక్తిలో ఎదగాలని యువతి యువకులు, పిల్లలు తల్లిదండ్రులను గౌరవిస్తూ పాఠ్య పుస్తకాలతో పాటు ఆధ్యాత్మికమైన గ్రంథాన్ని చదువుతూ సన్మార్గంలో నడవాలని వివరించారు. కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో జీవించాలని పేర్కొన్నారు. ఈ 2025 సంవత్సరం సకాలంలో వర్షాలు పడి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని నలుమూలల నుండి వచ్చిన భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో విశ్వాసులు ఐజాక్, పి.రవితేజ, రామంజీనమ్మ, సుగుణమ్మ, రోజా, శాంతిరాజు, డి.మహేష్, నరసయ్య, అంజలి అనేక మంది పాల్గొని స్వీట్లు పంచుకొని న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

యువత క్రీడల్లో రాణించడం వలన ఉజ్వల భవిష్యత్తు చేకూరుతుందని అన్నమయ్య జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి అన్నారు. స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాత్రి క్రీడాకారులకు బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు బాస్కెట్ బాల్ క్రీడలో రాణించి, జాతీయ స్థాయి గుర్తింపు సాధించే దిశగా ముందుకెళ్లాలన్నారు. అనంతరం క్రీడాకారులను అభినందించి, నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సెక్రటరీ రవిచంద్ర, ఎంఈఓ సుబ్రహ్మణ్యం, సీనియర్ క్రీడాకారులు విశ్వనాథ రెడ్డి, సాయి భార్గవ్, కిరణ్, అంజి పాల్గొన్నారు.

సేవాకార్యక్రమాల్లో యువత ముందుండాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని ఎస్‌ఐ రమాదేవి పేర్కొన్నారు. మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్‌ఐ రమాదేవి, హైకోర్టు అడ్వకేట్ చంద్రశేఖర్, వెల్ విషర్స్ గిరీష్ ఆధ్వర్యంలో 50మందికి పైగా అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురై రక్తం కోల్పోయి ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి, ప్రసవ సమయంలో అధిక రక్తస్రావమై అత్యవ సరంగా రక్తం కావాల్సిన వారికి దాతలు ఇచ్చే రక్తం ప్రాణాలు నిలబెడుతుందని అన్నారు. రక్తదానం చేయడమంటే విలువైన ప్రాణాలు నిలబెట్టడమేనని అన్నారు. యువత ముందుకొచ్చి స్వచ్ఛదంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.



రక్తదానం చేస్తున్న యువకులు



సిఎంను కలిసిన ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఎంకు వినతి

ప్రజాశక్తి-కడప అర్బన్

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు కోరారు. బుధవారం సిఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిశారు. ఎపి ఎన్‌జిఒ జెఎసి ఆధ్వర్యంలో పెండింగ్ డిఎలు, జిపిఎఫ్, ఎపిజిఎల్‌ఐ, సరెండర్ లీవ్‌లు పెండింగ్ బకాయిలు, పిఆర్‌సి కమిటీ నియామకం, 62 సంవత్సరాల పదవి విరమణ పెంపు, ఎంపిహెచ్‌ఎ తొలగింపు, జిపిఎస్ గెజిట్ నిలుపుదల తదితర అంశాలపై ముఖ్యమంత్రికి వివరించి వినతి పత్రం అందజేశారు. స్పందించిన సిఎం ఉద్యోగులకు తప్పకుండ అండగా ఉంటామని, డిమాండ్స్‌ను పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

క్యూ ఆర్ కోడ్‌లో విద్యుత్ బిల్లుల చెల్లింపు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : మండలంలోని విద్యుత్ వినియోగ దారులు ఈ నెల నుంచి క్యూ ఆర్ కోడ్ పద్ధతిలో కరెంటు బిల్లులు చెల్లించే వెసులు బాటును తీసుకొచ్చినట్లు ట్రాన్స్‌కో ఎఇ గంగాధరం తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారల సౌకర్యార్థం బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. జనవరి నెల నుంచి బిల్లులోనే క్యూఆర్ కోడ్ వస్తుందని దాన్ని ఉపయోగించి సులభంగా వారి కరెంటు బిల్లలను ఎలాంటి అదనపు చార్జీలు లేకుండానే చెల్లింపులు చేసుకోవచ్చని ఎఇ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం గండి క్షేత్రంలో నిత్య అన్నదానానికి అనంతపురానికి చెందిన పి.వెంకటరామిరెడ్డి ధర్మపత్ని అఖిల రూ.1,00,116 విరాళం ఇచ్చినట్లు దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ జి.వెంకటసుబ్బయ్య తెలిపారు. వీరికి ప్రధాన అర్చకులు కేసరి స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాతలను ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా గండి క్షేత్రానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో విచ్చేయడంతో అందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ట్రిపుల్‌ఐటి విద్యార్థులు

ప్రజాశక్తి - వేంపల్లె

ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటిలోని ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గండి క్షేత్రంలో వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1, 13, 14 వాలంటీర్లు గండి క్షేత్రంలో క్యూలైన్, స్వామి దర్శనం, ఆహార వితరణ, వాహనాల రద్దీని నియంత్రించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గండి క్షేత్రం అధికారుల కోరిక మేరకు దాదాపు వంద మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. విద్యార్థులు సేవా చేయడం పట్ల ఆలయ ఇఒ వెంకట సుబ్బయ్య, ఆలయ ప్రధాన అర్చకుడు కేసరి స్వామి, రాజా అయ్యంగార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ, భక్తి భావం, సేవా భావం అలవడుతుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ దీప్తి, ప్రోగ్రాం ఆఫీసర్లు తిరుపతిరెడ్డి, రమేష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫూటుగా తాగేశారు!

- 3 రోజులు...ఆదాయం 24.5 కోట్లు
- కడప జిల్లా పరిధిలో 14.5 కోట్లు
- అన్నమయ్య జిల్లా రూ.10 కోట్లు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం ప్రియులు ఫూటుగా తాగేశారు. కడప, అన్నమయ్య జిల్లాలో 2024 డిసెంబర్ 30, 31, 2025 సంవత్సరం జనవరి ఒకటి నూతన సంవత్సర వేడుకలనుద్దేశించి మూడ్రోజుల పాటు మద్యంవిక్రయాలు జోరందుకున్నాయి. ప్రభుత్వం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జనవరి ఒకటో తేదీ అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాల నిర్వహణకు అనుమతులు ఇచ్చిన సంగతి తెలిసిందే. కడప, అన్నమయ్య జిల్లాల ఎక్సైజ్‌శాఖలు మూడ్రోజుల వ్యవధిలో రూ.24.5 కోట్ల మేరకు ఆదాయాన్ని ఆర్జించాయి. 2025 నూతన సంవత్సర వేడుకలకు మూడ్రోజులుగా పెద్దఎత్తున మద్యం ప్రియులు నూతన సంవత్సరం వేడుకలను పెద్దఎత్తున చేసుకున్నారు. కడప జిల్లాలోని కడప, సిద్ధవటం, ముద్దనూరు, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, మైదుకూరు, బద్వేల్ ఎక్సైజ్‌స్టేషన్ల పరిధిలోని 139 దుకాణాల్లో 18,586 లిక్కర్ కేసులు, 8,546 బీర్ కేసులను విక్రయించారు. ఈ మేరకు రూ.14.5 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం లభించింది. 2024 డిసెంబర్ 30న రూ.7,55 కోట్లు, 31న రూ.5.24 కోట్లు, 2025 జనవరి ఒకటిన రూ.1.70 కోట్లు ఆదాయం లభించింది. అన్నమయ్య జిల్లా ఎక్సైజ్‌శాఖ పరిధిలోని రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, రైల్వేకోడూరు, రాజంపేట, మదనపల్లి, ములకలచెరువు, పీలేరు, వాల్మీకిపురం ఎక్సైజ్ స్టేషన్లకు చెందిన 101 దుకాణాల పరిధిలో 12,342 లిక్కర్ కేసులు, 6,836 కేసుల విక్రయాలు జోరుగా సాగాయి. అన్నమయ్య ఎక్సైజ్ శాఖ రూ.10 కోట్లు ఆదాయం ఆర్జించింది. 2024 డిసెంబర్ 30న రూ.5.83 కోట్లు, 31న రూ.3.17 కోట్లు, 2025 జనవరి ఒకటిన రూ.97 లక్షల చొప్పున ఆదాయం లభించడం గమనార్హం. ఏదేమైనా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం విక్రయాలు పెద్దఎత్తున జరగడం గమనార్హం.





బెడెన్న స్వామి ఆలయం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

గూగూటికోనకు సందర్శకుల తాకిడి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున పర్యాటకులు, భక్తులు మండల పరిధిలోని బీరంగి గ్రామం వద్ద గూగూటికోనలో వెలసి ఉన్న బండెన్న స్వామి ఆలయాన్ని సందర్శించారు. కడప, చిత్తూరు జిల్లాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రమైన కర్నాటక, తమిళనాడు నుంచి కూడా పెద్ద ఎత్తున సందర్శకులు తరలి వచ్చారు. పర్యాటకులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ జీవ గంగాధర్‌నాథ్‌బాబు ఆధ్వర్యంలో ఎఎస్‌ఐ బొజ్జ నాయక్, కానిస్టేబుల్ శేఖర్ బందోబస్తు చేపట్టారు. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు ఆలయ పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి స్వామి అన్ని సౌకర్యాలు చేశారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఆయురారోగ్యాలతో జీవిస్తున్నామంటే మనతోపాటు మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రతే కారణమని ఇందుకు పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ పేర్కొన్నారు. 33వ వార్డు పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహించే మున్సిపల్ కార్మికులకు నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వార్డులోని చిన్నపిల్లల చేతుల మీదుగా కార్మికులకు సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు పరిసరాలను శుభ్రం చేయడంతోపాటు ఎలాంటి విపత్తులు వచ్చిన అందరికంటే ముందు మేల్కొని త్రికరణ శుద్ధిగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు కార్మికుల సంక్షేమాన్ని కాంక్షించాలన్నారు. కార్యక్రమంలో వార్డు పెద్ద మనుషులు పాల్గొన్నారు.

కమనీయం.. స్వామి కల్యాణోత్సవం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పాపాఘ్ని నది ఒడ్డున ఎద్దులకొండపై వెలసిన శ్రీలక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో భూదేవి, శ్రీదేవి సమేత శ్రీలక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేంపల్లె చెందిన మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య సహకారంతో వారి కుటుంబ సభ్యులు శరత్‌బాబు, లక్ష్మీ చేతులమీదుగా స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ సహకారంతో 5000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

విద్యారంగ అభివృద్ధికి కృషి చేయండి

ప్రజాశక్తి-కడప అర్బన్

ఉపాధ్యాయలోకానికి యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయమని, ప్రభుత్వ విద్యారంగాభివృద్ధికి చేయాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ బంగ్లాలో యుటిఎఫ్ డైరీ, కేలండర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి సేవలు అందించడంలో యుటిఎఫ్ అగ్రభాగాన ఉండటం అభినందనీయ మన్నారు. యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల్లో సైతం పాలుపంచుకుంటున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో విపత్తులు సంభవించిన పలు సందర్భాల్లోనూ, కరోనా సమయం లోనూ యుటిఎఫ్ ప్రజలకు అండగా నిలవటం సంతోషదాయకమన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది యుటిఎఫ్‌చే రూపొందించబడే డైరీలు, కేలండర్లు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంలోనే 50 వసంతాలను పూర్తిచేసుకుని స్వర్ణోత్సవ మహాసభలను జరుపుకోనున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయులకు నాణ్యమైన సేవలందించేందుకు యుటిఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సహాధ్యక్షులు సుజాత రాణి, జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేరీ ప్రసన్న, సుబ్బారావు, కరీముల్లా, హిపాజతుల్లా, శివశంకర్, శివకుమార్ రాజు, వీరనారాయణ, శివ శంకరరెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ ఉద్యోగుల సంఘం కేలండర్ ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉద్యోగుల సంఘం రూపొందించిన టేబుల్ కేలండర్‌ను వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. టేబుల్ కేలండర్ ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి.రఘురామ నాయుడు, ఉపాధ్యక్షులు సురేంద్ర, జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.ప్రసాద్ గౌడ్, కార్యదర్శి ఎస్.గిరిధర్, కోశాధికారి ఎం.మహేశ్వరరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.వి.భార్గవ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ సుమార్క్, జి.శ్రీనివాసులు, నాజీర్, కార్యనిర్వాహక కార్యదర్శులు ఎస్.జిలాని బాషా, ఎస్.చంద్ర కళావతి, ఉప కార్యదర్శులు ఎస్.అనంద్ ఎస్.ఆదర్ బాషా, కుమారి, కె.గంగాదేవి, పి.భువనేశ్వర్, ఇసి మెంబర్ పి.ప్రత్యూష, విజయలక్ష్మి, రాష్ట్ర ఇసి మెంబర్ హబీబ్ రహిమాన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ హయాంలో ఆదరాబాదరాగా కార్యక్రమం కోసం ఆట స్థలాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వర్షాలకు తిరిగి పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన భవనాల నిర్మాణాలను పూర్తిస్థాయిలో అభివృద్ధిపరిచి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

రూ.కోట్లు వ్యయం... ప్రయోజనం శూన్యం!

ప్రజాశక్తి - చాపాడు

ప్రజాధనం వెచ్చించి ఏదైనా ఒక పనిచేస్తే దాని వల్ల ఎంతో కొంత ప్రయోజనం ఉండాలి. ఆ పనికి చేసిన ఖర్చుకు ఫలితం దక్కాలి. అందుకు విరుద్ధంగా రూ.కోట్లు వ్యయం చేసిన నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల భవనాలు పూర్తికి నోచుకోలేదు. గత ప్రభుత్వ హయాం ప్రారంభంలో ప్రారంభించిన పాఠశాల నూతన భవనాలు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. రూ.2 కోట్ల పైగా వెచ్చించి నిర్మించిన భవనాలు వృథాగా మారాయి. అరకొరగా పూర్తయిన పాఠశాల భవనాల్లో అల్లరి మూకలు, మందు బాబులకు అడ్డాగా మారింది. ప్రస్తుతం ఉన్న పాఠశాల ఆవరణలో ఆట స్థలం లేకపోవడంతో విద్యార్థులు వ్యాయామ తరగతులకు దూరంగా ఉన్నారు. నూతన ప్రభుత్వం అయినా విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పిల్లలకు తగిన నూతన పాఠశాల భవనాలను పూర్తిస్థాయిలో పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మా ఊరికి రోడ్డు వేయండి సారూ..!

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల కేంద్రం సుండుపల్లికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సాంబశివునిగడ్డ మాదిగపల్లె, మాలపల్లిలకు రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, మా ఊరికి ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు వేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రెండు గ్రామాల్లో వంద కుటుంబాలకు పైగా మాల, మాదిగ సామాజిక వర్గాలకు చెందిన దళితులము జీవిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనా ఇప్పటికీ గ్రామా ల్లో తాగునీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యం కొరతగానేందని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం నిర్మించే క్రమంలో సాంబశివునిగడ్డ నుంచి అగ్రహారం వరకు రోడ్డు మంజూరు అయ్యిం దన్నారు. అయితే సాంబశివునిగడ్డ నుంచి మొదలు పెట్టకుండా అగ్రహారం నుంచి మొదలు పెట్టారని, కొంత వరకు నిర్మాణం చేపట్టి నిలిపి వేశారని చెప్పారు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బైక్‌లు, ఆటోలో వెళ్లాలంటే ఎక్కడ జారి పడతామోనన్న భయాందోళన నెలకొందని అన్నారు.



బురదమయంగా ఉన్న రోడ్డు

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధుల నుంచైనా లేదా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోనైనా రోడ్డు సౌకర్యం కల్పించాలని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌ను కోరుతున్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు




రాజంపేటలో జగన్‌మోహన్‌రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు



వాల్మీకిపురం: ఎమ్మెల్యే పెద్దిరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కొత్త ఏడాదిలో సిఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తారని టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ఆయన క్యాంపు కార్యాలయం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కళకళలాడింది. నూతన సంవత్సరం సందర్భంగా క్యాంప్ కార్యాలయం ఆవరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ వ్యాప్తంగా రాజంపేట, రైల్వే కోడూరు, ఇతర నియోజకవర్గాల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి చమర్తిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా చమర్తి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో పాత విషయాలను మరచిపోయి సరికొత్త పాలనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని, అందుకే ఏడాది మొదలు కాకముందే పింఛన్లు పంపిణీ చేసి నూతన ఏడాదిలో లబ్ధిదారులు ఎటువంటి పాలన అందుకోబోతున్నారో రాష్ట్ర ప్రభుత్వం నిరూపించిందని అన్నారు.కార్యక్రమంలో పార్లమెంటు వ్యాప్తంగా టిడిపి ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రామాపురం:** మండలంలోని సుద్దమల్ల గ్రామం యర్రమరెడ్డిగారిపల్లెలోని నివాసంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఆయన తండ్రి గడికోట మోహన్ రెడ్డిలకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది తీపి, చేదు సంఘటనలను జ్ఞాపకాలుగా పెట్టుకుని కొత్త ఆశలతో నూతన ఏడాది లో అభివృద్ధి వైపు సాగుదామని ఆయన ఆకాంక్షించారు. **రాయచోటి :** నూతన సంవత్సరం పురస్కరించుకొని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టిడిపి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబుకి బుధవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీపి తినిపించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని సంబేపల్లె చిన్నమండెం, గాలివీడు లక్కిరెడ్డిపల్లె, రామాపురం, సంబేపల్లి మండలాలనుంచి రాయచోటి మున్సిపాలిటీ,పరిధితో పాటు గ్రామీణ ప్రాతం నుంచి పెద్దఎత్తున తరలి వచ్చారు. **నందలూరు:** నూతన సంవత్సరం సందర్భంగా శాలు వా, పూలమాల, బొకేలతో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు కరి ముల్లా ఖాన్, నాయకులు నాయకులు నడివీధి సుధా కర్, సోమిశెట్టి ప్రభాకర్, శావల్లి, అక్కిరెడ్డి మోహన్‌రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్‌రెడ్డి, హస్తవరం సుబ్బ రామిరెడ్డి, బూసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, పెను బాల నాగసుబ్బయ్య పాల్గొన్నారు.**మదనపల్లె అర్బన్:** ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా, ఆయన తనయుడు జునైద్ అక్బరీకి టిడిపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం టిడిపి నాయకులు బొమ్మిశెట్టి పురు షోత్తం, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, యర్రబల్లి వెంకటరమణా రెడ్డి, తమ్మిశెట్టి రామకృష్ణ, డ్యాన్స్ రెడ్డెప్ప, కోన భాస్కర్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. **కలికిరి :** పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఇంటి దగ్గర నూతన సంవత్సర వేడుకలు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని నాయకులు కార్యకర్తలు భారీగా కేకులు, పుష్పగుచ్ఛాలు తో నగిరిపల్లికి చేరుకుని ఎమ్మెల్యే చేత కేకులు కట్ చేయించి కేకులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకి పసుపు కుంకు సంబంధించిన శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కె.వి పల్లి మండలం జిల్లెల్లమంద గ్రామానికి చెందిన కామిని రెడ్డి శేఖర్ 70వేలు విలువచేసే 200 కిలోల కేకను కిషోర్‌కుమార్‌రెడ్డి కట్ చేయించి తమ అభిమానాన్ని మరొకసారి చాటుకున్నారు. కార్యక్రమంలో కలికిరి, వాల్మీకిపురం గుర్రంకొండ కలకడ బీదర్ మండలాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **కలకడ:** నూతన సంవత్సర వేడుకలను వాడవాడల మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని దేవలంపేటలో వెలిసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయం, గోపాలపురంలో ఉన్న శిరిడి సాయిబాబా ఆలయం, బాటవారి పల్లెలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం గుట్టపల్లిలో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయాలలో పూజలు నిర్వహించారు.దేవాలయాలు భక్తులతో కిటకిటలాయి. **వాల్మీకిపురం:** ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని పీలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురంలోని వైసిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమక్షంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నలుమూలల నుంచి వచ్చిన ఆయన అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు మాజీ ఎమ్మెల్యే చింతలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి రైతులు పండించే పంటలు సమృద్ధిగా పండి రైతులకు మేలు చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం సదుం మండలం యర్రాతి వారిపల్లిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. **రామసముద్రం :** నూతన ఏడాదిలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆకాంక్షించారు.మదనపల్లెలోని ఆయన స్వగృహంలో రామసముద్రం మండల తెదేపా నాయకులు ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా శాలువా, పూలమాల, బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు శివ శంకర, పెద్దిరెడ్డి , బాలాజీ, నారాయణ స్వామి, , నారె పల్లి శీన, సుబ్రమణ్యం నాయుడు, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు రెడ్డెప్ప, రామకృష్ణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** నగర పంచాయతీ కమిషనర్ జీ.వి పల్లవి రాయచోటిలోని కలెక్టర్ శ్రీధర్ కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు బి.కొత్తకోట నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి పాల్గొన్నారు.



కలికిరి : ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలుతెలుపుతున్న నాయకులు

నూతన ఉత్సాహంతో పనిచేద్దాం : సబ్ కలెక్టర్



సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్

మదనపల్లె అర్బన్ : కొత్త ఏడాది 2025లో నూతనోత్సాహంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని మదనపల్లి డివిజన్ పరిధిలోని అధి కారులకు సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన డివిజన్ పరిధిలోని అధికారులు, ప్రజ లకు, ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి అధికారులు వార ధిగా ఉంటారన్నారు.గత ఏడాది ఎంతో అద్భుతంగా సాగిందని, అదే స్ఫూ ర్తితో నూతన ఏడాదిలో పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగుదామన్నారు. అధికారులు చిత్తశుద్ధితో నిర్వహించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం



ఎజె ఆస్పత్రి వైద్య నిపుణులు ఎస్.కె అలీం, జెన్నీఫర్ దంపతులు



కొత్తగా ప్రారంభించిన ఆసుపత్రి భవనం

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు, పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని ఎజె హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ఎస్.కె. అలీమ్, డాక్టర్ డి.జెన్నీఫర్ దంపతులు తెలిపారు. పట్టణంలో కొలిమి బాషా అంటే తెలియని పాత తరం లేదు. అలాగే స్థానిక, పరిస ప్రాంత ప్రజలకు ఎస్.కె.ఆర్ సోదరుల వ్యాపార సంస్థల గురించి పరిచయం లేని వారూ ఉండరు. ఇలా మంచి కుటుంబ నేపథ్యం, స్థానికులకు సుపరచితులైన ఎస్.కె.ఆర్ పెయింట్స్ అండ్ హార్డ్వేర్స్ యజమాని ఎస్.కె. అప్సర్ బాష కుమారుడు, కోడలు డాక్టర్ ఎస్.కె. అలీమ్, డాక్టర్ డి. జెన్నీఫర్ దంపతుల మానసిక పుత్రికైన ఏజె హాస్పిటల్‌ను ఇటీవల వారి తాతయ్య ఎస్.కె. రజాక్ సాహెబ్ రిబ్బన్ కత్తిరించి, నిరాడంబరంగా ప్రారంభించారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసించి, అక్కడే ఆర్థో స్పైన్ సర్జరీ, కీళ్లు, ఎముకలు, నడుము నొప్పి నిపుణులుగా ఎంఎస్ పట్టా తీసుకున్న డాక్టర్ ఎస్.కె అలీం, ఎంబిబిఎస్, ఆ తర్వాత జనరల్ మెడిసిన్ ఫిజీషియన్, డయోబెటాలజిస్ట్ గా, షుగర్, బిపి, గుండె, ఎమర్జెన్సీ నిపుణురాలుగా ఎండి చేసిన డాక్టర్ డి. జెన్నీఫర్ ఈ సందర్భంగా ప్రజా శక్తితో తమ ఆసుపత్రి ప్రత్యేకతలను వివరించారు. ఏజె హాస్పిటల్లో ఆపరేషన్ అవసరం లేకుండా నడుము, మోకాళ్ళ నొప్పికి తాత్కాలిక పరిష్కారం చూపడం జరుగుతుందని అన్నారు. అలాగే కీళ్ల నొప్పులు, నడుము, భుజం నొప్పి, విరిగిన ఎముకలు, తిమ్మిర్లు, మంటల సమస్యలకు కూడా వైద్యం అందించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా షుగర్, హైబీపీ, గుండె, కిడ్నీ, విష జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగీ ఆస్తమా, కామెర్లు, రక్తహీనత, తలనొప్పి, మైగ్రేన్, పక్షవాత నివారణ, మూర్ఛ వ్యాధి, నరాల బలహీనత, దగ్గు, జలుబు, కొలెస్ట్రాల్ వంటి ఆరోగ్య సమస్యలకు, అత్యవసర చికిత్సలో భాగంగా పాము కాటు, తేలుకాటు, పాయిజన్ కేర్, హార్ట్ ఎటాక్, యాక్సిడెంట్ కేసులకు సైతం అన్నివేళలా చికిత్స చేయబడుతుందని అన్నారు. డిజిటల్ ఎక్సరే, అన్ని విధాల రక్త పరీక్షల సౌకర్యం, అన్ని రకాల హెల్త్ కార్డ్స్‌పై వైద్య సేవలు కూడా తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. ప్రజలు తమ వైద్యశాలలోని సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, మంచి ఆరోగ్యంతో సుసంపన్నులుగా ఎదగాలని కోరారు.



బుడ్డా వెంగల్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న ఆర్‌సిడిఎస్ నాయకులు

ఘనంగా బుడ్డా వెంగల్‌రెడ్డి జయంతి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

బుడ్డా వెంగల్‌రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఆర్‌సిడిఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని బిఎస్‌ఎన్‌ఎల్ కూడలిలో నాయకులు ఘనంగా నిర్వహించారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి బుడ్డా వెంగల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ 1866లో కరువు ఎక్కువగా ఉండేదని, ఆ సమయంలో బుడ్డా వెంగల్‌రెడ్డి అడిగిన వారికి లేదనకుండా ఆహార ధాన్యాలను అందించారని తెలిపారు. ప్రతినిత్యం 800 మందికి గంజి వేయించారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జయరామిరెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, శేషారెడ్డి, పద్మనాభరెడ్డి, వైసిపి నాయకులు ఓతురు రసూల్ పాల్గొన్నారు.

బిసిలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యతనివ్వాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

రాజ్యాధికారంలో, ఉద్యోగ అవకాశాల్లో బిసిలకు ప్రాధాన్య తనివ్వాలని బిసి సంఘం నాయకులు కోరారు. పట్టణంలో బిసి సంక్షేమ సంఘం మండల సమితి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సందర్భంగా 12 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉన్నట్లు బిసిలకు రిజర్వేషన్లు లేవన్నారు. రిజర్వేషన్ల శాతం పెంచాలన్నారు. బిసిలు 60 శాతం ప్రజలు ఉన్నా కేవలం ఓటు బ్యాంకుగానే రాజకీయ పార్టీలు చూస్తున్నాయని విమర్శించారు. బిసిలను రాజకీయాల్లోకి రాకుండా అణగదొక్కుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు బిసిలు కృషి చేస్తున్నారని తెలిపారు. బిసిలంతా ఒక్కటై సమాజంలో మార్పునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, భాస్కర్, సుబ్బయ్య, లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ, రమేష్, రెడ్డయ్య, హరికృష్ణ, చంద్రమోహన్ పాల్గొన్నారు.

ప్రజాసేవ సంతోషాన్నిస్తుంది

ప్రజాశక్తి - ముద్దనూరు

నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం మండల నాయకులు, సమాజసేవకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమారుడు యువ నాయకులు కె.గుణవంతరెడ్డి మండల కేంద్రంలోని నాలుగు వేల కుటుంబాలకు స్టీల్ బేషిన్లు పంపిణీ చేశారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాజా యాదవ్, వార్డు సభ్యులు సాగర్ బాబు, దానం, బడుగు సురేష్, నాయుడు, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పట్ల కడప డిఇఒ వైఖరి సరికాదు

ప్రజాశక్తి-కడప అర్బన్

పాఠశాలల తనిఖీ సందర్భంగా ఉపాధ్యాయుల పట్ల డిఇఒ యు.మీనాక్షి వ్యవహరిస్తున్న తీరు సరికాదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు అన్నారు. బుధవారం యుటిఎఫ్ భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీలలో డిఇఒగా యు.మీనాక్షి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే వివా దాస్పదంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. పాఠశాలలకు తనిఖీకి వెళ్లిన సంద ర్భంలో ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను ఇష్టారాజ్యంగా బూతులు తిడుతూ వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఉపాధ్యాయులు డిజిటల్ లెసన్ ప్లాన్స్ వాడటానికి ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీచే సినప్పటికీ, ఉన్నతాధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా ఉపాధ్యాయులు చేతిరాతతో రాసిన లెసన్ ప్లాన్లను మాత్రమే వాడాలంటూ ఆదేశాలు ఇవ్వడంతో పాటు, విద్యార్థుల ఎదుటే ఉపాధ్యాయులను ఇస్టారాజ్యంగా తిడుతూ అవమా నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు గత ప్రభుత్వం సరఫరా చేసిన బూట్లు సరైన నాణ్యత లేక చిరిగిపోయిన కారణంగా కొందరు విద్యార్థులు బూట్లు ధరించలేదని, అందుకు ప్రధానోపాధ్యాయులను, వ్యాయామోపాధ్యాయులను బాధ్యులను చేస్తూ పత్రికలో రాయలేని పదజాలంతో దూషిస్తున్నారని పేర్కొ న్నారు. పాఠశాలల తనిఖీ సందర్భంగా ఉపాధ్యాయులను గంటలసేపు నిలుచోబె డుతున్నారని, ఉపాధ్యాయులు కూర్చుంటే తన ఎదుటే కూర్చుంటారా అని వారిపై తీవ్ర ఆగ్రహావేషాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయ సంఘాలు సమస్యలపై ప్రాతినిధ్యం చేయటానికి వెళ్ళినప్పుడు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తాను ఎమ్మెల్యేలను, మంత్రులను కూడా లెక్క చేయనని, తనకు డిఇఒగా కొనసాగడం ఇష్టం లేదని, చేతనైతే తనను బదిలీ చేయించుకోండని సంఘాలతో పేర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను విజ్ఞాన యాత్రలకు తీసుకువెళ్లాలని గత కలెక్టర్ శివశంకర్ లోతేటి ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ప్రధానోపాధ్యాయులను ఆదేశించారని, ఆ మేరకు విజ్ఞాన యాత్రలకు తీసుకువెళ్లటానికి డిఈఓ అనుమతి కొరకు వెళితే, విజ్ఞాన యాత్రలకు వెళ్ళటానికి వీలు లేదంటూ హుకుం జారీ చేయడమే కాకుండా, కలెక్టర్ దగ్గరికే వెళ్లి పర్మిషన్ తెచ్చుకోండంటూ ప్రధానోపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్ 100 శాతం పూర్తి చేయలేదనే కారణంగా రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కడప జిల్లాలో 829 మంది ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు జారీ చేసిన ఘనత కడప జిల్లా డిఇఒకే దక్కుతుందన్నారు. ఏదో ఒక విధంగా ఉపాధ్యాయులను వేధించడం జిల్లా విద్యాశాఖాధికారికి పరిపాటిగా మారిందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వైఖరిపై రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి డిఇఒపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జునరెడ్డి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, చెరుకూరి శ్రీనివాసులు, వి.మురళీకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరీ పాల్గొన్నారు.

మాంసం మార్కెట్ భవనాన్ని వినియోగించరూ..!

ప్రారంభించినా ఉపయోగించని వైనం.. రూ.3.50 కోట్లు వృథా

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

నూతన మాంసం మార్కెట్‌కు మోక్షం ఎప్పుడు వస్తుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మాంసం మార్కెట్‌ను ప్రారంభించినా నిరుపయోగంగా మారిందని, రూ.3.50కోట్లు వృథా అని పలువురు పేర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా పులివెందులలో మాంసం మార్కెట్‌ను పార్నపల్లె రోడ్డులో నిర్మించారు. అధునాతన పద్ధతుల్లో నిర్మించిన ఈ భవనాల్లో వ్యాపా రుల కోసం చిన్న గదులు నిర్మించారు. ఒకేచోట మాంసం విక్రయించేందుకు ఈ మాం సం దుకాణ సముదాయాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కో గదికి కొంత మొత్తం బాడుగ నిర్ణయించి ఆ బాడుగ గదులను వ్యాపారులకు కేటాయించాలని నిర్ణయించారు. ఈ భవనాలను గత మార్చిలో కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించారు. అయినా ప్రస్తుతం వీధుల్లో మాం సాలను విక్రయిస్తున్నారు. దీనివల్ల మాంసం అపరిశుభ్రం కావడం, తిన్న వారికి వ్యాధులు వచ్చే అవకాశం లేకపోలేదు. ఈ నూతన భవనం ముందే మాంసం విక్రయాలు నిర్వహిస్తునానరు. అలా కాకుండా గదుల్లోనే మాంసాన్ని విక్రయించేలా చూడాల్సిన మున్సిపల్ అధికారులు ఆ దిశగా అడుగులు వేయడంలో వైఫల్యం చెందారు. గదులను అద్దెకు ఇచ్చేందుకు మున్సిపల్ అధికారులు ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. సదరు దుకాణ సముదాయం నిరుపయోగంగా మారింది. బహి రంగ ప్రదేశాల్లో మాంసం విక్రయాలకు అనుమతి ఇవ్వకపోతే మాంసపు మార్కెట్ భవనాలోనే మాంసపు విక్రయాలు జరుగుతాయని కొనుగోలు దారులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని ఈ భవనాన్ని ఉపయోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.